జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 01 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 13



మహేశ్వరం, ఆగస్టు 31,(ప్రజా జ్యోతి): ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో కొలువు దీరిన బాలాపూర్ గణనాథుడి దర్శనానికి భక్తులు లక్షల సంఖ్యలో దర్శించుకున్నారు. ఆదివారం కావడం సెలవు దినం తో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విగ్నేశ్వరుని దర్శించుకున్నారు బాలాపూర్ లో ఎక్కడ చూసినా భక్తుల తాకిడి కనిపించింది. కిక్కిరిసిన భక్తులతో బాలాపూర్ పురవీధులన్నీ భక్తులతో నిండిపోయి కనిపించాయి బాలాపూర్ ఎక్కడ చూసినా ఏ వీధిలో చూసిన భక్తులతో ..మిగతా 2లో

# భక్తులతో కిక్కిరిసిన
# బాలాపూర్

### లక్షల సంఖ్యలో బాలాపూర్ గణేష్ ని దర్శించుకున్న భక్తులు
### బాలాపూర్ గణేశుడి దర్శనానికి భారీగా క్యూ లైన్
### ఆదివారం కావడంతో భారీగా పెరిగిన భక్తుల సంఖ్య
### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు
### బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి









## స్వామి వారి ఆశీస్సులు
# ప్రతి ఒక్కరిపై ఉండాలి

### మైలార్దేవుపల్లి డివిజన్‌లోని పలు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
### అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, ఆగస్టు 31 (ప్రజా జ్యోతి) స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్లోని వివిధ కాలనీ లలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆ గణనాధునికి ప్రత్యేక ..మిగతా 2లో

## విఘ్నేశ్వరుడికి
# ఘనంగా వీడ్కోలు




### గంగమ్మ ఒడిలోకి గణనాథులు
### హిందూ ఉత్సాహక కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
### శోభయాత్రలో స్వాగతం పలికిన ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి
### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి: గత ఐదు రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న విగ్నేశ్వరుడికి హిందూ ఉత్సాహక కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు ..మిగతా 2లో

# భక్తులతో కిక్కిరిసిన బాలాపూర్

మొదటి పేజీ తరువాయి...

పూర్తిగా అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితిలో భక్తులు కనిపించారు. రాష్ట్రంలో బాలాపూర్ గణేశుడు అంటేనే గుర్తుకొచ్చేది అందరికీ బాలాపూర్ లడ్డు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టాత్మకంగా పూజలు నిర్వహించి వేలంపాటలో పోటీపడి భక్తులు లడ్డు కైవసం చేసుకుంటారు. రాష్ట్రంలో ప్రజలు భక్తులు బాలాపూర్ గణేశుని




ఒక్కసారైనా దర్శించుకోవాలని కోరుకుంటారు.అలాంటి బాలాపూర్ విఘ్నేశ్వరుడిని ఆదివారం నాడు లక్షల సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి తెలిపారు.

# స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

పూజలు చేశారు. అనంతరం వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.







ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాల్లో విఘ్నాన తొలగించి అందరికీ ఐశ్వర్యం ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వాడవాడల వెలసిన గణేష్ మండపాలలో భక్తులతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నీ మండపాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. ఈ సంవత్సరం వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ గౌడ్, ధనుంజయ్, కాలనీ అసోసియేషన్ నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి ఘనంగా వీడ్కోలు

మొదటి పేజీ తరువాయి...

పలికారు. తాండూరు పట్టణంలోని శ్రీ బాబుకి బద్రీశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన స్వాగత వేదికపై నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. గాంధీ చౌక్ నుండి భద్రపరచౌక్ వద్దకు తరలివస్తున్న గణనాథులకు పోలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించేందుకు%ొ%హిందూ ఉత్సాహక కమిటీ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని గుర్తు చేశారు. ఎవరు కూడా తొందరపాటు చేయకుండా పోలీసులకు సహకరించి ప్రశాంతంగా నిమజ్జోత్సవ పూజా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ





కార్యక్రమానికి తాండూర్ పురపాలక సంఘం మాజీ చైర్పర్సన్, హిందూ ఉత్సాహక కమిటీ చైర్మన్ తాటికొండ స్వప్న, హిందూ ఉత్సాహక కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, గౌరవ అధ్యక్షుడు రాజు గౌడ్, పలువురు ప్రజా ప్రతినిధులు కమిటీ సభ్యులు ఉన్నారు.

## మొయినాబాద్ గ్రామ పంచాయతీ గణేష్ నిమజ్జనం

### వేలంపాటలో వినాయకుని లడ్డు దక్కించుకున్న బాయ్స్ టీమ్

### గణపతి లడ్డు ప్రసాదం 6 లక్షల 1 వెయ్యి

### వెళ్లి రావయ్య గణపయ్య



**మొయినాబాద్:ఆగస్టు 31 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ లో గణేష్ శోభయాత్ర అంగరంగ వైభవంగా ఆదివారం సాయంత్రం జరిగింది, ఎలాంటి అవచనీయ ఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది, గణేష్ నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి ఆవచనీయ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు ఎప్పటికప్పుడు గణేష్ మండపాల నిర్వాహకులకు అందించారు, మొయినాబాద్ లో బాయ్స్ టీమ్ యూత్ కలిసి వేలంపాటలో వినాయకుని లడ్డూ 6 లక్షల 1 వెయ్యి, దక్కించుకున్నారు, కన్నుల పండుగా ఏకదంతుడి శోభాయాత్రను ముగించారు, ఈ కార్యక్రమంలో టి పి సి సి అధ్యక్షులు షాబాద్ దర్శన్, చిరాకు శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, అడ్వకేట్ సురేందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రాజేష్ గౌడ్, అమిత్ కుమార్, వినోద్ కుమార్, రేనట్ల రాజు, సిద్దు ముదిరాజ్, ముఖేష్,శ్రీకాంత్, మొయినాబాద్ మున్సిపాలిటీలో ఈ సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.

## భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వరుని నిమజ్జనం

### సిపిఐ కాలనీలో 19 వేలకు లడ్డు దక్కించుకున్న తాళ్ళపల్లి భాను కుమార్

### బార్ అసోసియేషన్ లడ్డూ వేలం పాటలో లక్ష ఇరవై ఆరు వేలకు దక్కించుకున్న టీం మిత్ర సభ్యులు

### సిహెచ్సిలో లడ్డు కైవసం చేసుకున్న శివశంకర్



**చేవెళ్ల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** చేవెళ్లలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయకుని ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి పుష్కరిణి (గుండం) లో నిమజ్జనం చేశారు. చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని శోభయాత్రను న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. ఐదవ రోజు నిమర్జనం సందర్భంగా సీనియర్ న్యాయవాది మహమ్మద్ తాజుద్దీన్ విగ్నేశ్వరునికి న్యాయవాదులతో కలిసి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన లడ్డు వేలం పాట పోటాపోటీగా సాగింది. లక్ష 26 వేలకు టీం మిత్ర సభ్యులు లడ్డును కైవసం చేసుకున్నారు. అలాగే సిపిఐ కాలనీలో విగ్నేశ్వరుని శోభయాత్రను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. లడ్డు వేలంపాటలో సిపిఐ కాలనీకి చెందిన తాళ్లపల్లి భాను కుమార్ 19 వేలకు లడ్డును సొంతం చేసుకున్నారు. గణేశుని భక్తిపాటలతో యువత కేరింతలతో ఉల్లాసంగా నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొలువైన గణనాధుని లడ్డును గంగి శివశంకర్ 7601 రూపాయలకు తీసుకున్నారు. నిమజ్జన సందర్భంగా పుష్కరిని వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా సీఐ భూపాల్ శ్రీధర్ ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయండి

**తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం**

**వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఇల్లూరి క్రాంతికుమార్**



**కొడంగల్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ పురపాలక కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఇల్లూరి క్రాంతి కుమార్ మాటాడుతూ సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ కు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతు ఉద్యోగులకు భద్రత లేని సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులు వృద్ధాప్యంలో పదవీవిరమణ అనంతరం ఆత్మగౌరవంతో జీవించాలని కోరుతూ సెప్టెంబర్ 1 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ నిర్వహిస్తున్నామని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతికుమార్ తెలిపారు.సి.పి.ఎస్ రద్దు చేసే వరకు రాజీలేని పోరాటం చేస్తామని,అధిక సంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ జిలా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతి కుమార్ తెలిపారు.సి.పి.ఎస్ రద్దు చేసే వరకు రాజీలేని పోరాటం చేస్తామని,అధిక సంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# మిట్టబాష్పల్లి వినాయకుడిని తుంగభద్ర నదిలో నిమజ్జనం

**గత 15 ఏండ్లుగా నిర్వహిస్తున్న గోవర్ధన్ గౌడ్**

**భవాని మాత దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు**

**ఘనంగా వీడ్కోలు పలికిన గ్రామ ప్రజలు**



**తాండూర్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మిట్టబాస్పల్లి గ్రామంలో కొలువు దీరిన గణనాథుడిని గ్రామానికి చెందిన గోవర్ధన్ గౌడ్ తన స్వంత ఖర్చులతో ఆధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాలోని పుణ్య క్షేత్రం మంత్రాలయం తుంగభద్ర నదిలో నిమజ్జనోత్సవం చేసె కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నట్లు గ్రామానికి చెందిన యూత్ నాయకుడు జగదీష్ తెలిపారు. ఆదివారం రోజు ప్రత్యేక వాహనములో గణనతుడిని తరలించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 15 ఏండ్లుగా గ్రామానికి చెందిన గోవర్ధన్ గౌడ్ తన సొంత ఖర్చులతో నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. స్వామివారి కృప కటక్షాలు తనపైన మెండుగా ఉన్నాయని గోవర్ధన్ గౌడ్ వివరించాడు. ప్రతి ఏటా గణనాథుడిని తుంగభద్ర నదిలో నిమజ్జోత్సవం పూర్తి చేయడం కోసం సహకరించిన గ్రామ ప్రజలకు యువకులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ వేడుకలలో గ్రామానికి చెందిన దస్తయ్య గౌడ్, నరహరి, బస్వారాజ్, సి హెచ్ వెంకటేష్, రవి, తదితరులు ఉన్నారు.

# మిట్టబాష్పల్లి వినాయకుడిని తుంగభద్ర నదిలో నిమజ్జనం

**గత 15 ఏండ్లుగా నిర్వహిస్తున్న గోవర్ధన్ గౌడ్**

**భవాని మాత దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు**

**ఘనంగా వీడ్కోలు పలికిన గ్రామ ప్రజలు**



**తాండూర్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మిట్టబాస్పల్లి గ్రామంలో కొలువు దీరిన గణనాథుడిని గ్రామానికి చెందిన గోవర్ధన్ గౌడ్ తన స్వంత ఖర్చులతో ఆధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లాలోని పుణ్య క్షేత్రం మంత్రాలయం తుంగభద్ర నదిలో నిమజ్జనోత్సవం చేసె కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నట్లు గ్రామానికి చెందిన యూత్ నాయకుడు జగదీష్ తెలిపారు. ఆదివారం రోజు ప్రత్యేక వాహనములో గణనతుడిని తరలించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ గత 15 ఏండ్లుగా గ్రామానికి చెందిన గోవర్ధన్ గౌడ్ తన సొంత ఖర్చులతో నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని పూర్తిచేస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. స్వామివారి కృప కటక్షాలు తనపైన మెండుగా ఉన్నాయని గోవర్ధన్ గౌడ్ వివరించాడు. ప్రతి ఏటా గణనాథుడిని తుంగభద్ర నదిలో నిమజ్జోత్సవం పూర్తి చేయడం కోసం సహకరించిన గ్రామ ప్రజలకు యువకులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు. ఈ వేడుకలలో గ్రామానికి చెందిన దస్తయ్య గౌడ్, నరహరి, బస్వారాజ్, సి హెచ్ వెంకటేష్, రవి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ స్టేట్ జూనియర్ అంత్లెటిక్ స్టేట్ లెవల్ ట్రయతలిన్ లో గోల్డ్ మెడల్ సాధించిన తలారి ప్రణవి



**బషీరాబాద్ ఆగస్టు 31 ప్రజాజ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతటి గ్రామానికి చెందిన తలారి సురేష్ కూతురు టీ ప్రణవి మహబూబ్ నగర్ ఈ నెల తేది 30,31 లో జరిగిన 11 తెలంగాణా స్టేట్ జూనియర్ అథ్లెటిక్ స్టేట్ లెవల్ లో ట్రయతలిన్ ఏలో టి. ప్రణవి గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ సెలక్ట్ అవ్వడం జరిగింది ఈ స్థాయికి తీసుకెళ్ళినా సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ అలుగు వర్షిణి,కొకట్ ప్రిన్సిపాల్ సరస్వతీ, ఇండియన్ కోచ్ రమేష్, కోచిస్ షాజీ ,నాగరాజు సార్ కు ప్రత్యేక ధన్యవాదములు అని ప్రణవి తండ్రి అన్నారు.

# మాజీ ఎంపిటిసిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**బషీరాబాద్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య గుండెకు సంబంధించిన చికిత్స స్టెంట్‌వేసు కొని బషీరాబాద్ మండల కేంద్రంలో వారినివాసం నందు విశ్రాంతి తీసుకోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం రోజు మాజీ ఎంపిటిసి నాగేంద్రయ్య ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి విషయాలు తెలుసుకొని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రేఖ పవన్ ఠాకూర్, మాజీ వార్డ్ మెంబర్ సిద్ధార్థ, సాయిలుగౌడ్, జగన్, రాముునాయక్, దీపక్, విష్ణు, బిజెపి సీనియర్ నాయకులు

# పలు గణేష్ మండపాలను సందర్శించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల రామయ్య నగర్, హుడా ట్రేడ్ సెంటర్,ఆదర్శ్ నగర్,నెహ్రూనగర్, గోపినగర్,శ్రీరామ్ నగర్ సీ బ్లాక్,సాగర సంఘం కమిటీ హాల్ లలో నల్లగండ్ల హుడా,నల్లగండ్ల చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఆవరణలో పలు కాలనీల్లో,బస్తీలలో విగ్నేశ్వరుడి మండపాలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కమిటీ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికి శాలువాతో కార్పొరేటర్ ని ఘనంగా సత్కరించారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రాసాద వితరణలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ ఈకో ఫ్రెండ్లీ గణపయ్యను పెట్టి రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని కాంక్షించారు.ఆ విగ్నేశ్వరుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు యాదా గౌడ్,జనార్దన్ రెడ్డి, లక్ష్మి









నారాయణ గౌడ్, పురం విష్ణువర్ధన్ రెడ్డి,నర్సింహా గౌడ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి,విజయందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహా,సుభాష్, రమేష్, రంజిత్, రవికిరణ్, శంకర్ సింగ్,మహేందర్,షాకీర్,ఖాసీం,సాయి, విజయ్,నాందేవ్, గోపినగర్, నెహ్రూనగర్ యూత్ తదితర గణేష్ మండప ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## 36, వేల 116 రూపాయలు లడ్డూ వేలం దక్కించుకున్న యాలాల మండల మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్



**యలాల్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** యాలాల్ మండలంలో నీ శ్రీ కోట్ల శివ భక్త మార్కండేయ మందిరంలో గణనాథుని లడ్డు క్రేజ్ పెరిగింది వినాయకుని వద్ద పూజించిన లడ్డు రూపాయలు 36 వేల 116 రూపాయలు దక్కించుకున్నాడు యాలాల కేంద్రంలోని శ్రీ కోట్ల శివ భక్త మార్కండేయ మందిరంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయకుని ప్రతిష్టించారు ఈ ఐదు రోజులు పూజించిన వినాయకుని లడ్డును ఆదివారం నిమజ్జనం సందర్భంగా వేలం నిర్వహించారు ఈ వేలంలో యాలాల మండలం మాజీ జడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ 36 వేల 116 రూపాయలు కు దక్కించుకున్నాడు దీంతో ఉత్సవ సమితి సభ్యులు ఆయనకు సాంప్రదాయంగా లడ్డును అందజేశారు ఈ సందర్భంగా వినాయకుని ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పెద్దలు వ్యాపారాల యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం





**బషీరాబాద్ఆగస్టు 31ప్రజా జ్యోతి** ఐదు రోజులపాటు విశేషపూజలు అందుకున్న గణనాథుని ఆదివారం రోజుభక్తులు ఘనంగానిమజ్జనం చేశారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నంద్యానాయక్ తండా,జీవన్గి వివిధ గ్రామాలలో ముందుగా పూజలు నిర్వహించి వాహనాలలో విగ్నేశ్వరుని ఊరేగింపుగా తరలించారు. యువకులు రంగులు చల్లుకుంటూ సంస్కృతి కార్యక్రమంలో పాల్గొన్నారు.స్వామి వారికి నైవేద్యంగా పెట్టిన లడ్డునను వేలంపాట నిర్వహించారు.కమిటీ నిర్వహికులు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, మండలంలో గ్రామాలన్నీ చల్లగా చూడాలని పాడిపంటలుసుఖసంతోషాలతో ఉండాలని విగ్నేశ్వరునికి ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించిన విరాళాధాత చౌవన్ రూపుల్ల నాయక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలి

**విఆర్4 సహాయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు**

**మణికొండలో విఆర్4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**1000 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ**




**రాజేంద్రనగర్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని విఆర్4 సహాయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. విఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ మణికొండ ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మర్రిచెట్టు చౌరస్తాలోని మున్సిపల్ కమ్యూనిటీ హాలు లో ఆదివారం మెడ్కేర్ డయాగ్నొస్టిక్ ఓ.యు కాలనీ వారి సహకారంతో మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలో ప్రఖ్యాతి గాంచిన వైద్యులు గైనకాలజిస్ట్ డాక్టర్ జయశ్రీ రెడ్డి, కార్డియాలిస్ట్ డాక్టర్ శ్రీరాములు కడియాల, ఆర్థోపెడిక్ డాక్టర్లు రవి తేజ, రవీష్ అజ్మీరా, న్యూరో డాక్టర్ శ్యామ్ జైస్వాల్, ఆంకాలజిస్ట్ డాక్టర్ నిషీత్ వడ్డెబోయిన, జనరల్ ఫిజియన్ డాక్టర్లు పి.పి రమ్యా, డాక్టర్ వీ.కృష్ణయ్యజీ, ఫ్యామిలీ ఫిజియన్ డాక్టర్ నరసింహ రావు, డెంటల్ డాక్టర్ శ్రీకాంత్, సైకాలజిస్ట్ వినీల అన్నే, ఆక్యుపంక్చర్ డాక్టర్ మనోహర్ ల పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 1000 మందికి పైగా స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ల సలహా మేరకు ఉచిత మందులతో పాటు, సంబంధిత ఫైబ్రో స్కాన్, బాడీ మాస్ ఇండెక్స్, డయాబెటిక్ న్యూరో పతి, లిపిడ్ ప్రొఫైల్, టు.డి.ఎకో, ఈ.సి.జీ, హెచ్.బి.ఏ.1.సి, విటమిన్ డి, చెక్కర రక్త పరీక్ష, రక్త పోటు పరీక్షలు ఆదిగా ఉచిత సేవలను అందజేస్తూ, మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినదని వి.ఆర్.4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియజేశారు.

## దాదా హాజత్ ఉర్సు ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**సింగూర్ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 7 వరకు ఉత్సవాలు**

**ఏర్పాట్లు పూర్తి చేస్తున్నా పీఠాధిపతి**





**శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 7 వరకు దాదా హాజత్ 80వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఒక ప్రకటనలో తెలిపారు.గత 80వ సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు కుల మతాలతకు అతీతంగా వేలాది మంది భక్తులు హాజరౌతారు.ఉత్సవంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరిస్తారు.ఎంతో పవిత్రత కల్గిన గంధం,చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గా లోకి తీసికెల్లి కీలక ఘట్టాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. 06వ తేదిన వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారు. సాయంత్రం నాతే మై ఫీల్ సమ,అన్నదాన కార్యక్రమం ఉంటుదన్నారు.ముఖ్య అతిథులు అన్నసాగర్ పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ పాల్గొంటారని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పలు వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి





**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 7సి బ్లాక్,8బి బ్లాక్,17సి బ్లాక్, 21సి సంజయ్ పూరి స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజిరెడ్డి, రమేష్ యాదవ్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, మాయ బాలనర్సయ్య, డాకురి అక్కిరెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, చర్ల సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట రమణ, నరేందర్ రెడ్డి, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, అమర్నాథ్, లక్ష్మారెడ్డి, సురేష్, శ్రీను మేస్త్రి, ఉపేందర్, మహేందర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, మల్ల రెడ్డి, వెంకట్ రెడ్డి, అనిల్, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మమ్మ యాదవ్, శోభా కృష్ణారెడ్డి, రాజు, రవి నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజ



**యలల్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** యాలాల మండలం తిమ్మాయపల్లి గ్రామంలో కుల మతాలకతీతంగా వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అంబేద్కర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకునికి తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఫిరోజ్ బాబా మరియు యువకులు ఐదవ రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి శ్యామ్ మేకల నరసింహులు సంఘం శివకుమార్ తుర్మామిడి శ్రీనివాస్ లగచర్ల డాన్ కోరవని మల్లేశం కోర్వనిశ్రీనివాస్ మేకల రాములు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# భర్త వేధింపులకు తాళలేక కడతేర్చిన భార్య





**మోమిన్ పేట్ ఆగస్టు 31 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామ పరిధిలో అమానుష ఘటన జరిగింది వేధింపులు తట్టుకోలేక ఓ భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది. వివరాలు ఇలా ఉన్నాయి మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం బంటారం మండల పరిధిలోని రొంపల్లి గ్రామానికి చెందిన కుర్వ కుమార్(35) రేణుక(30) దంపతులు గత రెండు సంవత్సరాలుగా కేసారం గ్రామ పరిధిలో గల ఓ వెంచర్లో జీవనం కొనసాగిస్తున్నారు. ప్రతిరోజు తన భర్త మద్యం తాగి నిత్యం వేధిస్తున్నాడని విసిగిపోయిన ఆమె ఆదివారం నాడు ఉదయం రేణుక తన భర్త కుమార్ మద్యం మత్తులో ఉండగా తన కళ్లలో కారం కొట్టి మెడకు కేబుల్ వైరు చీర బిగించి ఊపిరాడకుండా చేసి చంపేసింది. మృతునికి ఇద్దరు పిల్లలు మనోజ్(8) సందీప్(5) ఉన్నారని మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తెలిపారు. మృతుని తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 31(ప్రజా జ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అందోజు శ్రీనివాసా చారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం సంఘం కార్యాలయంలో నెలకొల్పిన గణనాథుడు ఐదు రోజులపాటు సంఘం సభ్యుల చేత విశేష పూజలు అందుకున్నాడు.ఆదివారం ఆందోజు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఘనపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసాచారి, సంఘం గౌరవ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి, నాగోజు రామాచారి, పర్వతం శ్రీనివాస చారి, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు అందోజు దయానందాచారి, పగిడోజు వెంకటేశ్వర చారి,నెల్లోజు సాల్వా చారి,వెలకుర్తి చంద్ర శేఖరా చారి సమక్షంలో ఐదు రోజులపాటు గణపయ్య వద్ద పూజలు అందుకున్న లడ్డు మహాప్రసాదాన్ని వేలంపాట నిర్వహించగా సంఘం మహిళా అధ్యక్షురాలు పర్వతం వాణి 5,116 రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా అందోజు శ్రీనివాస చారి మాట్లాడుతూ నియోజకవర్గ కార్యాలయంలో కొలువై ఉన్న గణనాథుని లడ్డు ప్రసాదాన్ని పర్వతం వాణి దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు.లడ్డు ప్రసాదాన్ని దర్శించుకుంటే అష్టైశ్వర్యాలు సకల శుభాలు కలుగుతాయి అన్నారు.అనంతరం గణనాథుని విగ్రహం మనసురాబాద్ లోని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి నిమజ్జనం కార్యక్రమానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షులు దార్ల.శ్రీనివాసచారి,ప్రచార కార్యదర్శి బొల్లోజు నరసింహ చారి,నారోజు కొండల చారి, చెన్నోజు వెంకటేష్ చారి,నా రోజు విష్ణు చారి,మహిళా సమాఖ్య నాయకురాలు జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రుల సందర్భంగా గణేష్ మండపాలను సందర్శించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, పాపిరెడ్డి నగర్ లో ఏకదంతా యూత్ అసోసియేషన్ కమిటీ వారు ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల్లో వినాయకుని పూజ కార్యక్రమంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి" స్వామివారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించి, భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాపిరెడ్డి నగర్ ఏకదంతా యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గణమైన గణేషుని కి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల కాకతీయ నగర్, సాయి నగర్, మహంకాళి నగర్, వెంకటపాపయ్య నగర్, తంగరాజు బస్తి, పాపమ్మ బస్తి, పంచమి కాలని, పీజేఆర్ నగర్ పేస్ 1,2 తదితర కలోనిలల్లో కొలువైన వినాయక మండపాల కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ గణేషుణ్ణి దర్శించుకొని అన్నసమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు అంగరంగ వైభవంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లో నిర్వహించడంతోఫాటు అన్నసంతర్పణ నిర్వహించడం ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఇంతటి ప్రేమ ఆప్యాయత చూపిన కాలనీ సబ్యులకు ప్రత్యేకించి దాన్యవములు తెలుపుతూ ఆ వినాయకుని కృప మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగమేష్, రవి, ముజీబ్, లాలన్, వెంకటకృష్ణ, రవీందర్, తాయప్ప, యాదగిరి, వేలు, రాంచెదర్, గణేష్, మధు, ఎదుపాయల శ్రీను, రాము, సిల్వరాజ్, శ్రీను, అంజి తదితరులతోపాటు, కాలనీ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## అన్నదానం ప్రాణ కోటికి గొప్ప సేవ..!

**వినాయకుడి వద్ద అన్న ప్రసాదం**






**నందిగామ, ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి):** అన్నదానం ప్రాణ కోటికి గొప్ప సేవ అని వినాయక సేవా సమితి సభ్యులు అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కొత్తూరు మండల మున్సిపాలిటీలో రాంనగర్ కాలనీలో ప్రతిష్ఠాపించిన వినాయకుడి వద్ద అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకముందు వినాయకుడి పూజలు చేశారు. 15 ఏండ్ల నుండి రాంనగర్ కాలనీలో వినాయకుడి వద్ద అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక సేవా సమితి సభ్యులు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కామిరెడ్డిగూడెంను సందర్శించిన పౌర హక్కుల సంఘం ప్రతినిధులు

**స్వాతి కుటుంబ సభ్యులకు భద్రత కల్పించాలి**

**నిజ నిర్ధారణ కమిటీ నివేదికను పౌర హక్కుల సంఘానికి అందజేస్తాం**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ శివారులోని మేడిపల్లిలో ఈ నెల 23న జరిగిన హత్య ఘటనపై పౌరహక్కుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతరావు, రాజారామ్, మరో 8 మంది సభ్యులు, వికారాబాద్ పిటీఫ్ జిల్లా అధ్యక్షుడు నాగభూషణం ఆధ్వర్యంలో నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు మృతురాలు స్వాతి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ ప్రజలను కలిసిన బృందం అనేక విషయాలను సేకరించి అట్టి నివేదికను సిద్ధం చేశారు. వివరాల్లోకి వెళితే గతేడాది 2024 జనవరి 21న కామారెడ్డి గూడ యాదవ కులానికి చెందిన స్వాతిని అదే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి అనే వ్యక్తి ప్రేమించుకున్నారు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో యాదాద్రి జిల్లాలోని పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో స్వాతి మహేందర్ రెడ్డిలకు వివాహం జరిపించారు. వివాహం అనంతరం రెండు నెలలకే స్వాతి గర్భం దాల్చించింది. ఇట్టి విషయాన్నీ మహేందర్ రెడ్డి తన తల్లిదండ్రులు,అక్కకు గర్భవతి అయిన విషయం తెలియ చేయడం జరిగిందని నిజ నిర్ధారణ కమిటీ దృష్టికి వచ్చిందని వివరించారు. మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఒత్తిడితో స్వాతిని బలవంతంగా గర్భస్రావం చేయించారు. అప్పటినుంచి మహేంద్రరెడ్డి స్వాతిని చిత్రహింసలకు గురి చేసేవాడని చెప్పారు. గత

మూడు నెలల క్రితం కామారెడ్డి గూడ పెద్దమనుషుల మధ్యల కుదిర్చుకున్న ఒప్పందం మేరకు స్వాతి తల్లిదండ్రులు తిరిగి మహేందర్ రెడ్డి తో కాపురం చేయడం కోసం పంపించినట్లు చెప్పారు. మహేంద్ర రెడ్డి అత్యంత క్రూరంగా




స్వాతిని హత్య చేసిన సమయంలో ఐదు నెలల గర్భం ధరించిందని నిజ నిర్ధారణ కమిటీ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. రెండవసారి కూడా గర్భం దాల్చడంతోనే స్వాతిని మానవత్వం మర్చిపోయి అతి కిరాతకంగా ముక్కలు ముక్కలు చేసి హత్య చేసినట్లు స్థానికులు తల్లిదండ్రులు చెప్పినట్లు వివరించారు. ఈ హత్యలో స్వాతి భర్త అయినా మహేందర్ రెడ్డితో పాటు తల్లిదండ్రులు, అక్క, తమ్ముడు మహేష్ కూడా పరోక్షంగా బాధ్యులు అవుతారని కమిటీ వెల్లడించింది. స్వాతి వివాహం జరిగి ఏడు సంవత్సరాల లోపే ఉంది కావున మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరి మీద కూడ 498 ఏ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నట్లు కమిటీ వెల్లడించింది. అగ్రకులం అహంకారంతోనే హత్య చేసినట్లు గుర్తించినప్పటికీ కూడా రాజకీయ, ఆర్థిక ప్రోద్బలంతో మహేందర్ రెడ్డిని మాత్రమే పోలీస్ అరెస్ట్ చేయడం పలు విమర్శలకు దారితీసినని నిజ నిర్ధారణ కమిటీ దృష్టికి వచ్చినట్టు చెప్పారు. అదేవిదంగా గ్రామంలో మృతురాలు స్వాతి తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు హనుమంతరావు కార్యదర్శి,జే.రాజా రామ్ ప్రజా సంఘం నేతలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తారని తోకల శ్రీనివాసరెడ్డి హౌస్ అరెస్ట్**



**రాజేంద్రనగర్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)**

రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి, కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై అణుచిత వ్యాఖ్యలు చేశాడని ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దానానికి బిజెపి పార్టీ పిలుపునివ్వడంతో ఆదివారం ఉదయం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డిని మైలార్దేవుపల్లిలోని తన ఇంట్లో అరెస్టు చేసిన పోలీసులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరమని అన్నారు ఇది కేవలం ప్రధానమంత్రిని అవమానించడం మాత్రమే కాదని భారతదేశం మాతృమూర్తుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న సభ్యత దృక్పథాన్ని స్పష్టంగా గుర్తు చేసిందన్నారు.

రాహుల్ గాంధీ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా

క్షమాపణ చెప్పాలని ఆయన తీవ్రంగా ఖండిస్తూ డిమాండ్ చేశారు.

# అత్తాపూర్,మైలార్దేవుపల్లి డివిజన్‌లలో 125వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు



**రాజేంద్రనగర్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి మన్ కీ బాత్ 125 వ ఎపిసోడ్ ను అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ కృష్ణా నగర్ కాలనీలో బూత్ నంబర్ 239 లో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీశైలం ఇంట్లో,మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి దుర్గ నగర్ లో మాజీ యువమోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ నివాసంలో మన్ కీ బాత్ చూడడం జరిగింది. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వస్తున్న ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షలకు గురి చేస్తున్నాయి. గత కొన్ని వారాలుగా మనం వరదలు, కొండ చరియలు విరిగిపడటం లాంటి పెద్ద విధ్వంసాలను చూశాం. కొన్నిచోట్ల ఇల్లు శిథిలమైతే మరికొన్ని చోట్ల పొలాలు మునిగిపోయాయి. చాలా కుటుంబాలు విధ్వంసానికి గురయ్యాయి. నీటి వేగానికి వంతెనలు రోడ్లు కొట్టుకుపోయాయి. ఎంతోమంది ప్రజల జీవితాలు ఆపదలో చిక్కుకుపోయాయి. ఈ సంఘటనలు ప్రతి భారతీయులను బాధపెట్టాయి. తమ ప్రియమైన కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న వారి దుఃఖం మన అందరిదీ అయింది. ఎక్కడైతే ఆపద వచ్చిందో అక్కడ ప్రజలను రక్షించడానికి మన ఎన్డీఆర్ఎఫ్, ఎస్ జి ఆర్ ఎఫ్ బృందాలు తక్కిన రక్షణ దళాల వారందరూ కూడా రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం పనిచేశారు. జవాన్ లు సాంకేతిక సహాయాన్ని కూడా తీసుకున్నారు. థర్మల్ కెమెరాలు లైవ్ డిటెక్టర్లు స్లిప్పర్ డాగ్ లు ఇంకా డ్రోన్ సర్వేయర్స్ వంటి అనేక ఆధునిక వనరుల సహాయంతో సహాయక చర్యలు ముమ్మరం చేయడానికి తగినంత ప్రయత్నం జరిగింది. ఈ ప్రయత్నంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా సహాయక సామాగ్రిని అందించారు. క్షతగాత్రులకు హెలికాప్టర్ ద్వారా సహాయం చేశారు. స్థానిక ప్రజలు సామాజిక కార్యకర్తలు డాక్టర్లు ప్రభుత్వ యంత్రాంగం అందరూ కూడా తాము ఈ విపత్తు సమయంలో చేయగలిగినంత సహాయం చేశారు. ఈ విపత్కర సమయంలో సమయంలో




మానవత్వానికి పెద్ద పీట వేసిన ప్రతి భారతీయ పౌరుడికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని మోడీ అన్నారు.

ఈ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన వారు చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్ గారు, రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాద విజయ్ కుమార్, బూత్ అధ్యక్షులు బీట్కూరి సతీష్, సులిగే శ్రీనివాస్,మైలార్దేవుపల్లి డివిషన్ కు చెందిన ఓబిసి రాష్ట్ర నాయకులు అడికే రాజు, ప్రభాకర్ వేణు కుమార్, గూడూరు అంజి, కొండల రెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిషన్‌లో ఘనంగా వినాయక పూజలు

## కూచిపూడి నృత్యం, మహిళల దాండియా కోలాటాల మధ్య ఉత్సాహంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

**రాజేంద్రనగర్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ మాధవి నగర్ కాలనీలో వినాయకుని పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పూజా కార్యక్రమాన్ని మాదవినగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రాముడు యాదవ్ దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాధవి నగర్ కాలనీ అధ్యక్షులు రాముడు యాదవ్ మాట్లాడుతూ ఆదివారం ఐదవ రోజు వినాయకుని పూజ మాధవి నగర్ లో ఉదయం నుంచి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి అని పూజా కార్యక్రమం అనంతరం కూచిపూడి నృత్యం నాట్య ప్రదర్శన





అంగరంగ వైభవంగా నిర్వహించమన్నారు. అంతేకాకుండా మహిళలచే దాండియా కోలాటం ఉల్లాసంగా ఉత్సవ బరితంగా జరిగాయని అన్నారు. మాధవి నగర్ కాలనీ వినాయక మండపం దగ్గర అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, మాధవి నగర్. బృందావన్ కాలనీ,న్యూ మాది నగర్



కాలనీ,పీజీ కాలనీ.ఇతర కాలనీవాసులందరూ భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మాధవి నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి బాలిశ్వర్ రెడ్డి, వీరన్న,శ్రీనివాస్, స్వామి దాస్, సురేష్ బాబు, మహేష్, శివారెడ్డి, దినేష్,శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, జనార్ధన్ రెడ్డి, శ్యామ్ కుమార్, తిరుపతి స్వామి, సునీల్, గోపాలరావు, సత్యం, నారాయణరాజు,శ్రీనివాసరాజు, వెంకటేశ్వర్ రెడ్డి,జయరాం, కుమ్మరి యాదయ్య, మల్లేష్, శేఖర్ గౌడ్, నరసింహ, మహేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి గ్రామ టీమ్ అబోడ్ అసోసియేషన్ లడ్డు రెండు లక్షల 66 వేలు

## ఈ లడ్డును సాయిబాబా దక్కించుకున్నారు



**శేరిలింగంపల్లి,ఆగష్టు 31 (ప్రజాజ్యోతి):** ఈసారి టీమ్ అబోడ్ అసోసియేషన్‌లో లడ్డూ వేలం 2,66,000/-కి జరిగింది. ఈ లడ్డూను సాయి బాబా అంకుల్ దక్కించు కున్నారు.ఆయన కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, స్వామి వారి దివ్య ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ వారి కుటుంబానికీ అలాగే మొత్తం టీమ్ అబోడ్ అసోసియేషన్ సభ్యులందరికీ కలగాలని మనసారా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి గ్రామం టీమ్ అబోడ్ అసోసియేషన్ సభ్యులు గ్రామవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వి-రూట్ దంత వైద్యశాలను ప్రారంభించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, భాగ్యనగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వి-రూట్ డెంటల్ క్లినిక్ ను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న దంత వైద్యశాల ద్వారా పేషెంట్లకు మంచి వైద్యం అందించాలని అన్నారు. దంత వైద్యశాల డాక్టర్ స్రవంతి కి శుభాకాంక్షలు తెలిపి, దినదినాభివృద్ధి చెందుతూ మంచి డాక్టర్ గా పేరుప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కృష్ణారావు, కట్టా శ్రీనివాస్, మోహన్ రావు, పరమేష్, భాస్కర్ రెడ్డి, దస్తగిరి, రమేష్, దినేష్ రెడ్డి, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ లో గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



**బాలానగర్, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ శ్రీశ్రీనగర్, ఇంద్ర నగర్ లో స్థానిక గణేష్ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, శ్రీ శ్రీ నగర్ అధ్యక్షుడు దుర్గేష్, జనరల్ సెక్రెటరీ కిట్టు, ఇంద్రనగర్ మాజీ అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి, క్యాషియర్ రాజు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, మురళి యాదవ్, మాదరి శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజార్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి**

**చేవెళ్ల రైతు బజార్ ను సందర్శించిన సిపిఐ నాయకులు**



**చేవెళ్ల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** రైతు బజార్ లో కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులకు మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు బజార్ ను సందర్శించిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అక్కడ ఉన్న చిరు వ్యాపారులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాండ్ దగ్గర హైదరాబాద్ బీజాపూర్ రహదారికి ఇరువైపులా చిన్నచిన్న షాపులు వేసుకొని కూరగాయలు పండ్లు పువ్వులు రోజు వారీగా కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారులను ట్రాఫిక్ సమస్య కారణంగా మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చిరు వ్యాపారస్తుల డబ్బాలను షాపులను తొలగించి రైతు బజార్ కు తరలించారు. కానీ రైతుబజార్ లో మంచినీటి సౌకర్యం బాత్రూమ్స్ కరెంటు వీధిలైట్లు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేక చిరు వ్యాపారులు ప్రతిరోజు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సాయంత్రం ఆరు దాటితే కారు చీకట్లో వ్యాపారం ఎలా సాగుతుందని కూరగాయలు పూలు పండ్లు కొనుక్కోవడానికి అక్కడికి రావడానికి చీకటిలో ప్రజలు భయపడుతున్నారని ప్రభుత్వము అధికారులు వెంటనే స్పందించి రైతు బజార్లో ఉన్నటువంటి చిరు వ్యాపారులకు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిచో చిరు వ్యాపారులతో రైతులతో పార్టీ శ్రేణులతో కలిసి హైదరాబాద్ బీజాపూర్ హైవే పైన పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం, వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



**రైతు బజార్ లో వారం రోజుల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తాం**

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు

రైతు బజార్ చాలా రోజుల నుండి వాడకంలో లేకపోవడం వలన కరెంటు సప్లై, నీటి సమస్య ఉందని, ప్రస్తుతం కూరగాయలు పండ్లు పూలు అమ్మే ప్రతి ఒక్కరు రైతు బజార్ కు వ్యాపారాలు కొనసాగించడంతో కావాల్సిన సదుపాయాలను వారం రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. రైతు బజార్ లో కరెంటు సరఫరా కోసం ఎస్టిమేషన్ వేసామని వారం రోజుల్లో విద్యుత్ సమస్య తీరుస్తామన్నారు. ప్రజల కొరకు , చిరు వ్యాపారస్తులకు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే రైతు బజార్లు వర్షం పడడంతో బురద మయం కావడం వలన మధ్యలో సిసి రోడ్లు వెయ్యడానికి కృషి చేస్తామన్నారు.

## మహేశ్వరం ప్రజలకు అంతా మంచి జరగాలి

**గణనాధుని ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి**





**మహేశ్వరం, ఆగస్టు 31,(ప్రజా జ్యోతి)** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మీర్పేట్ జిల్లెలగూడలో పలు గణనాథులను మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కెఎల్ఆర్ వారితోపాటు మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, సరూర్ నగర్ మండల్ మాజీ ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సిద్ధల దశరథ్ బాలప్ప, ఓం ప్రకాష్ బాలామణి, భాస్కర్ రెడ్డి, గజ్జల రామచందర్ పలువురు నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలి

**- కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి)** గణనాథుని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గణనాధుని నవరాత్రుల సందర్భంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ప్రజలందరూ శాంతి యుత వాతావరణంలో పండుగను జరుపుకో వాలని తెలిపారు. విఘ్నేశ్వరుడి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా వర్షాల నేపథ్యంలో మండప నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## ప్రత్యేక ఆకర్షణగా శ్రీకృష్ణ వేషధారణలో గణనాథుడు

**-జియాగూడలో ఆకట్టుకుంటున్న అజయ్ సాగర్ యూత్ అసోసియేషన్ గణపతి**



**హైదరాబాద్, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :** ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన వినాయక ఉత్సవాలలో భాగంగా జియాగూడ పరిసర ప్రాంతాలలో వాడ వాడల్లో వివిధ రూపాల్లో వెలసిన బొజ్జ గణపతికి భక్తులు పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నీరాజనాలు పలుకుతున్నారు. జియాగూడ జనాబ్ గల్లీలో అజయ్ సాగర్ యూత్ అసోసియేషన్ వారు ప్రతిష్ఠించిన శ్రీకృష్ణ వేషధారి గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. ఈ విఘ్నేశ్వరుడిని చూసి తరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. జల్ పల్లి నుంచి వినాయక విగ్రహాలకు కేరాఫ్ అడ్రసైన ధూల్ పేట్ నుంచే కాకుండా పలు ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ గణపతులను ప్రత్యేకంగా తయారు చేయించి మరీ తీసుకువచ్చారు. జియాగూడ జనాబ్ గల్లీలోని అజయ్ సాగర్ యూత్ అసోసియేషన్ వారు జల్ పల్లిలో ప్రత్యేకంగా 22 ఫీట్ల పొడవైన శ్రీకృష్ణుడి వేషధారణలోని గణనాథుడిని ప్రత్యేకంగా తయారు చేయించి మరీ తీసుకురావడం విశేషం. కొందరు ఉత్సవ నిర్వాహకులు భారీ గణపతులను గత నెల రోజుల ముందు నుంచే మండపాల వద్దకే కలకత్తా, ధూల్పేట్లల నుంచి కళాకారులను రప్పించి అక్కడే వినాయక విగ్రహాలను తయారు చేయించిన దాఖలాలు కూడా అనేకం ఉన్నాయి. గణేష్ ఆగమణం ఉత్సవాల పేరుతో ఈసారి వందలాది వినాయక విగ్రహాలను పండుగకు మూడు నాలుగు రోజుల ముందు నుంచే భారీ ఊరేగింపుల మధ్య తీసుకు రావడంతో ఉత్సవాల సందడి రెట్టింపైంది. ఇప్పటికే పలు మండపాలలో వినాయక మూర్తులు మూర్తీభవించి భక్తుల పూజలు అందుకుంటున్నాయి.

# డా, సాహెబ్ అంబేద్కర్ గారే అగ్రగన్యుడు

**బి, జె, పి మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి,**



ఘట్ కేసర్,ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) మహిళలకు విద్యా ఉద్యోగం స్వేచ్ఛ ఇవ్వక పోతే సమాజానికి అతి పెద్ద అన్యాయం అని చెప్పిన గొప్ప వ్యక్తి, మహిళా స్వాతంత్ర ప్రాధాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని " , మహిళా మోర్చా, బిజెపి, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు మాధవి పేర్కొన్నారు,

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 229వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడిందన్నారు , ఘట్‌కేసర్ మున్సిపాలిటీ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ కొలంబియా యూనివర్సిటీ లో చదివిన అందరిలో విద్యార్థుల్లో డా.బాబాసాహెబ్ అంబెద్కర్ గారే అగ్రగణ్యుడుడ ని యూనివర్సిటీ ప్రకటించిందన్నారు, అందుకు చిహ్నంగా అంబెద్కర్ విగ్రహం కొలంబియా యూనివర్సిటీ లో పెట్టడం జరిగిందని, . అంబెద్కర్ 18డిగ్రీస్ చేసారు అందుకే అయన ప్రపంచ మేధావి అయ్యారని తెలియజేసారు. చదువుకుంటేనే జ్ఞానం వస్తది, జ్ఞానం వస్తే మన హక్కుల మనం తెలుసుకొని వాటి కోసం పోరాడుతామని చెప్పారు, ప్రపంచం లో అత్యంత విగ్రహాలు బాబాసెహెబ్ అంబెద్కర్ విగ్రహాలు అని చెప్పారు. అలాగే చదువుకోవాలని కోరిక ఉన్న ప్రతిఒక్కరికి మనం కూడా తోడుపడి చదువు చెప్పంచి జ్ఞానవంతులుగా తాయారు చేసి జ్ఞానవంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. అందరూ అంబెద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలన్నారు, ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జ్ఞానం వస్తే మన హక్కుల మనం తెలుసుకొని వాటి కోసం పోరాడుతామని చెప్పారు, ప్రపంచం లో అత్యంత విగ్రహాలు బాబాసెహెబ్ అంబెద్కర్ గారి విగ్రహాలు అని చెప్పారు. అలాగే చదువుకోవాలని కోరిక ఉన్న ప్రతిఒక్కరికి మనం కూడా తోడుపడి చదువు చేపించి జ్ఞానవంతులుగా తాయారు చేసి జ్ఞానవంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. అందరూ కూడా అంబెద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువజన సంఘం, అధ్యక్షులు మేకల దాస్ కట్కూరి నర్సింగరావు అ ధ్యక్షులు, గంగపుత్ర సంఘం మమతా శర్మ, బండారి రాందాస్ అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్లూఎస్ కాలనీ కె సత్యం, ఎరిటం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం చల్లాపురం నారాయణ, బి సురేష్ గౌడ్, ఇ జగదీష్, ఎస్ కృష్ణం రాజు, లలిత తదితరులు పాల్గొన్నారు,



# గణేష్ నిమర్జనం వేడుకలు ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని

**శంషాబాద్ సిఐ నరేందర్ రెడి**

**శంషాబాద్ పోలీస్ స్టేషన్లో గణనాథుని నిమర్జన వేడుకలు ఘనంగా జరిగాయి**



రాజేంద్రనగర్, ఆగష్టు 31 (ప్రజా జ్యోతి) గణేష్ నిమర్జనం వేడుకలు ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో ప్రతిష్టించిన గణనాథుని ఐదు రోజులు పూజలు నిర్వహించి ఆదివారం పూజల అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి సిఐ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ మండపాలలో ఏర్పాటుచేసిన గణనాథులను నిమర్జనం చేసే సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమర్జనం సమయంలో చిన్న పిల్లలను ఊరేగింపుల్లో నిమజ్జనాన్ని తరలించే వాహనాల దగ్గరికి రాకుండా చూడాలన్నారు. విద్యుత్ తీగలు, కరెంటు కరెంటు పరికరాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మండపాల నిర్వాహకులు చూసుకోవాలి అన్నారు. నిమర్జనం ఊరేగింపులో ఎవరైనా శాంతి భద్రతలకు ఉగాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు నరసింహారావు, భాస్కర్ రావు,నర్సింహా నాయక్,ఎండి సర్దార్,రాఘవేంద్రర్,వనజ,సాదత్ అలీ,ఎస్సైలు విజయ్ కుమార్, మహేందర్, బాలరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు.

# వినాయక మండపం వద్ద అన్నదానం..!

**అంబేద్కర్ యూత్ సభ్యులు**




నందిగామ, ఆగస్ట్ 31(ప్రజాజ్యోతి): నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో వినాయక చవితి సేవా సమితి అంబేద్కర్ యూత్ సభ్యులు వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాఘు వేంద్ర, లక్ష్మయ్య, రవి, వెంకటేష్, రమేష్, శివ, నరసింహ, పవన్, సంజీవ, రామ్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా శ్రీనివాస హాస్పిటల్ కమల ఫెర్టిలిటీ లో అన్నదాన కార్యక్రమం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి హయత్ నగర్ బస్టాండ్ సమీపంలో శ్రీనివాస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రవీందర్రావు మాట్లాడుతూ దేశం రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఘ ఉండాలని ఆ దేవదేవుడైన విజయల వినాయకుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ డాక్టర్ వర్ష దీప శ్రీనివాసరావు సుప్రియ కృష్ణ కిరణ్ రామారావు సునీల్ రఘు తిరుపతి రెడ్డి నవీన్ శ్రావణ్ శివ గణేష్ శివ తదితరులు పాల్గొన్నారు

## 119డివిజన్ వినాయక మండపాల్లో బిజెపి నాయకుని పూజలు.



సికింద్రాబాద్ ఆగస్టు 31 (ప్రజాజ్యోతి)
ఓల్డ్ బోయినిపల్లి119 డివిజన్ లో జరిగిన వినాయక పూజ,అన్నదాన అన్నదాన కార్యక్రమాల్లో బిజెపి నాయకులు ఎనుగు తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎల్ బి నగర్,భవాని నగర్,స్వర్ణదామానగర్,జయశంకర్ నగర్, అంజయ్య నగర్,లహరి గ్రీన్స్ అపార్ట్మెంట్,హస్మత్ పేట,హరిజన బస్తీ,రాజ రాజేశ్వరి నగర్,సిండికేట్ బ్యాంక్ కాలనీ లలో జరిగిన వినాయక పూజ,అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండపాల నిర్వాహకులు ప్రతిరోజు అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం సమయాల్లో అధికారుల సూచనలు పాటిస్తు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు హరిజిత్ సింగ్,సాయి రమేష్,వివిధ కాలనీల అధ్యక్షులు వివిధ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యనగర్‌లో అన్నదాన కార్యక్రమం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి
హయత్ నగర్ లోని సుబ్రహ్మణ్య నగర్ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్ రావు ప్రెసిడెంట్ వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశం రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఘ ఉండాలని ఆ దేవదేవుడైన విజయల వినాయకుని ప్రార్ధించారు ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ ఘనశంకర్ రాములు భాస్కర్ రేవతి చలపతిరావు నరసింహ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## మూల రాజ్ కుమార్ గౌడ్ మరణం

# మృతి తీరనిలోటు

సికింద్రాబాద్ ఆగస్టు 31(ప్రజా జ్యోతి)
ప్రతి ఒక్కరినీ ఎంతో ఆప్యాయంగా పలకరించే మూల రాజ్ కుమార్ గౌడ్ మృతి చాలా బాధాకరం అని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. ఆది వారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాల యంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూల రాజ్ కుమార్ గౌడ్ సంతాప సభ నిర్వహించారు.ఈ సభకు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు,కార్యకర్తలే కాకుండా వివిధ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు హాజరై ఆయన చిత్రపటం వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాజ్ కుమార్ గౌడ్ మృతితో మంచి మిత్రుడిని కోల్పోయామని, ఆయన మృతి తీరనిలోటు అని,అందరికి సూపరిచితుడిగా,అజాత శత్రువుగా ఉన్న ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.పార్టీ కార్యక్రమాలే కాకుండా ఇతర శు భ కార్యాలలో సైతం ఎంతో ఉత్సాహంగా పాల్గొనే ఆయన ప్రతి ఒక్కరినీ పేరు పెట్టి ఆప్యాయంగా పలకరించే వారని,అలాంటి వ్యక్తి మన మధ్య లేడనే విషయాన్ని నమ్మలేకపోతున్నామని సభకు హాజరైన పలువురు పేర్కొన్నారు.ఆయన వ్యక్తిత్వాన్ని స్మరించుకున్నారు.సెప్టెంబర్ 4న జలవిహార్ లో నిర్వహించే దశదిన కర్మకు బంధువులు పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు పెద్దఎత్తున హాజరై నివాళులు అర్పించాలని కోరారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కాలినడకన ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ సంతాప సభలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్,కార్పొరేటర్ టి మహేశ్వరి,మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి,అత్తిలి శ్రీనివాస్ గౌడ్,వెంకటేషన్ రాజు,హన్మంతరావు,శ్రీనివాస్ గౌడ్,నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్,స్కైలాబ్ యాదవ్,బాలరాజ్ యాదవ్,రాం నివాస్ బన్సాల్,టిఎన్ శ్రీనివాస్,ఏసూరి మహేష్,అశోక్ యాదవ్,నాగులు,లక్ష్మీపతి,ఓదెల సత్యనారాయణ,గిరిధర్, ఆంజనేయులు,శేఖర్, ఆరీఫ్,బలరాం,టిల్లు బాయ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో ఇంటి వద్దకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

### పేదలందరికీ మంచి ఆరోగ్యం, ఆహారం ఇందిరమ్మ ఇళ్లు

### ప్రజా సమస్యలు తెలుసుకుంటూనే విఘ్నేశ్వర దైవదర్శనం చేసిన

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం , ఆగస్టు 31,(ప్రజా జ్యోతి)
మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథులను మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సరూర్ నగర్ భగత్ సింగ్ నగర్ లో ఏకదంతుడికి పూజ చేసిన అనంతరం మహేశ్వరి అనే మహిళకు సీఎంఆర్ఎఫ్ రూ.60వేల చెక్కును అందజేశారు. చెక్కుల కోసం కార్యాలయం చుట్టూ తిప్పించుకునే టిఆర్ఎస్ పాలన కంటే ప్రజాపాలనలో ప్రజల వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకొచ్చిన కె ఎల్ ఆర్ కు ధన్యవాదలు తెలిపారు. భగత్ సింగ్ నగర్ వాసులు అంతకు ముందు మహేశ్వరం పట్టణంలో ఇళ్లు లేవని గతంలో చెప్పిన పేద మహిళలు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన విషయాన్ని తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా మంజూరు కాని వారికి త్వరలోనే ఇండ్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

గూడు (ఇందిరమ్మ ఇళ్లు), కడుపునిండా అన్నం (సన్నబియ్యం) పేదలకు

అందించటమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్య లక్ష్యమన్నారు



# కలర్ ఛాంప్ 2025 నా నగరం హైదరాబాద్

**2050లో" అనే విషయం పై 570 మంది చిన్నారులు తమ ఊహాచిత్రాన్ని గీశారు**

**స్కూల్ తర్వాత స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లపై జీఎస్టీ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు దినేష్ విక్టర్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** గ్లోబల్ ఆర్ట్ అకాడమీ నిర్వహించిన కలర్ ఛాంప్ 2025లో నగరంలోని అతి పెద్ద ప్రాంతీయ స్థాయి ఆర్ట్ పోటీలో 570 మంది చిన్నారులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పోటీ శంషాబాద్‌లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్‌లో జరిగింది. నగరంలోని 26 కేంద్రాల నుంచి చిన్నారులు ఒకేచోట చేరారు. ఈ పోటీకి నా నగరం హైదరాబాద్ 2050లో" అనే థీమ్ ఇచ్చారు. పిల్లలు తమ శిక్షణ స్థాయిని బట్టి 1 గంట 45 నిమిషాల నుంచి 2 గంటల 45 నిమిషాల వరకు తమ ఊహా చిత్రాలను గీయటానికి సమయం ఇచ్చారు. ఈ థీమ్ పిల్లల్లో వినూత్నమైన, వినోదాత్మకమైన, హృదయాన్ని తాకే ఊహలను రేకెత్తించింది. ఎగిరే ఆటోలు, ఇంద్రధనుస్సు రంగుల సరస్సులు, రోబో పోలీసులు, డ్రోన్ బిర్యానీలు%ొ% ఇలా నిర్దోషమైన అమాయకత్వం, అతిశయోక్తి, విచిత్రమైన తర్కం అన్నీ కలిసి కాగితంపై వెలిశాయి. 2050లో





హైదరాబాద్ మెట్రో రైళ్లు రెక్కలతో పాఠశాల భవనాల పైకప్పులపై ల్యాండ్ అవుతాయి!" అని ఒక చిన్నారి ఊహించాడుఆటోలు పెట్రోల్ బదులు పానీపూరి నీటిపై నడుస్తాయి!" అని మరో విద్యార్థి ఆలోచించాడునా హైదరాబాద్‌లో రోబో పోలీసులు ఒంటెలపై తిరుగుతారు." %-% అని రాజనిశ్, 8వ తరగతి విద్యార్థి సృజనాత్మకంగా అలోచించి చిత్రలేఖనం చేశారు. బిర్యానీ డ్రోన్ల ద్వారా నేరుగా నోటిలో కి పడే రోజులు వస్తాయని 11 ఏళ్ల సోని ఊహించింది. ముఖ్య అతిథి శైలజా రెడ్డి, మెరిడియన్ స్కూల్,ఉప్పల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ఈ రోజుల్లో ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించేందుకు పోరాడుతున్నారు. డ్రాయింగ్ దృష్టి కేంద్రీకరణను పెంచుతుంది. ఫిన్లాండ్‌లో స్కూల్ సమయాల్లో స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్లు వాడకూడదని చట్టం తీసుకొచ్చారు. ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా ఖాతాలు నిషేధించారు. భారత్ కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించాలి అని అన్నారు.

# గణపతి ఉత్సవాలతో వెల్లివిరుస్తున్న భక్తి భావం

**మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

**అమ్మోరు తోటలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు**

**గుండె ప్రసన్న రాఘవేందర్ ఆధ్వర్యంలో అన్నదానం**

**అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న**

**యాచారం, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గ్రామాల్లో గణపతి ఉత్సవాలతో భక్తుల్లో ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావం వెల్లివిరుస్తుందని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. నందివనపర్తి అమ్మోరు తోట కాలనీలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద ఆదివారం



గుండె ప్రసన్న రాఘవేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మోరు తోటలో 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా గణనాథుని మండపం వద్ద నిర్వహించిన గణేష్



నవరాత్రుల ప్రత్యేక పూజకు, అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడారు అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని అన్నదానం నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలని కోరారు. గణపతి ఉత్సవాలతో ప్రజల్లో స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడాలని కోరారు. గణ నాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నెర్ర శ్రీశైలం,షాహిద్, భూపతి రామకృష్ణ, పెరుమల్ల విక్రమ్, వంశీ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి



**టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**

**మహేశ్వరం, ఆగస్టు 31,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం లో సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు గదగుటి హరికృష్ణ, రమాకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జెండా ఆవిష్కరించిన టీయూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి,కాకిశ్వర్ ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ సిహెచ్. యాదయ్య,అల్లె కుమార్, జంగయ్య, రాజు నాయక్, పాండు నాయక్,ఆవుల యాదయ్య, సుబాన్ యాదవ్, శ్రీధర్ ,గొల్లూరి రాజు సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు , మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు,మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, డైరెక్టర్లు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ యూత్ గణేష్ మండపంలో అన్నదానం నిర్వహించిన జగదీష్ ప్రేమ్ లాల్



**మహేశ్వరం, ఆగస్టు 31,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ఐదవ రోజు జగదీష్. ప్రేమ్ లాల్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అలాగే అన్నదన్న కార్యక్రమం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళ గణనాధుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నవీన్, ములగాషా సత్తయ్య ముదిరాజ్, సన్నీల శివ ముదిరాజ్, బలచారి, శ్రీకాంత్ ముదిరాజ్, శీను ముదిరాజ్, దూసకంటి ప్రభాకర్, దూసకంటి శీను, నాగేష్, మనీ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్. నరేష్ తోట బాయ్, తేజ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, జస్వంత్ ముదిరాజ్, శ్రావణ్, శివాజీ యూత్ భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 31 (ప్రజా జ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని ఇంజాపూర్ ప్రకాష్ నగర్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని మండపంలో నెలకొల్పడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్ నిర్వాహకులు మల్లెల ధనరాజ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్,ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల. శ్రీనివాసును శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దార్ల, శ్రీనివాస్ గణపయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి, నాని, అజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పూర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములుని కోరిన గ్రామస్తులు

**సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా పోరాడుతాం**

**అందెల శ్రీరాములు యాదవ్**



**మహేశ్వరం,ఆగస్టు 31,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయాలని ఆదివారం నాడు గ్రామస్తులు అందరూ కలిసి బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల



శ్రీరాములు ని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీరాములు గారితో మాట్లాడుతూ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న సుల్తాన్ పూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని మహిళలందరూ కాలినడకన మల్లాపూర్ గ్రామానికి చేరుకుని బస్సు ఎక్కుతున్నామని తెలిపారు. సరైన బస్తీ దవఖానాలు, అంగన్వాడి కేంద్రాలు లేక సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇట్టి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం శ్రీరాములు గారు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వంతో పోరాడుతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కల్లెం లక్ష్మా రెడ్డి, కార్యదర్శులు చైతన్య ప్రవీణ్ గౌడ్, బీజేవైఎం నాయకులు వరికుప్పల కిరణ్ రాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి.



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్టు 31(ప్రజాజ్యోతి)** ఓల్డ్ బోయిన్ పల్లి శివాలయం ఆవరణలో జై శ్రీగణపతి అసోసియేషన్,ఆర్ఆర్ నగర్ లో బిజెపి జిల్లా కార్యదర్శి చింతల మాణిక్యం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం గణనాథుకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ కాలనీ వాసులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిమజ్జోత్స వాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు మండపాల నిర్వాహకులు అధికారుల సూచనలు పాటించాలని,అదేవిధంగా కాలనీలలో మైకు వినియోగం నిబంధనలు పాటించాలని కోరారు. ఆర్ఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శంకర్ రెడ్డి,కిరణ్,సుబ్రహ్మణ్యం,పటేల్, త్యాగరాజ్,సంతోష్, చంద్రశేఖర్ ,విజయ్ కుమార్,యోగేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

**పంటల నమోదు కోసం గడువు సెప్టెంబర్ 31**

**నమోదుకై క్లస్టర్లలోని ఏఈఓ లను సంప్రదించాలి**



**యాచారం, ఆగస్టు 31 (ప్రజాజ్యోతి):** రైతులంతా పంటల వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ ఆదివారం తెలిపారు. మండల పరిధిలో అన్ని గ్రామాల్లోని రైతులు వానాకాలం 2025 పంటలకు గాను సర్వే నెంబర్ ప్రకారం రైతులు తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాల్, యాచారం, చౌదర్పల్లి, గున్గల్ నాలుగు క్లస్టర్లలోని ఆయా గ్రామాల రైతులందరూ పంటల నమోదు కోసం ఏఈఓ లను సంప్రదించాలన్నారు. యాచారం క్లస్టర్ సంతోష్ కుమార్, 6305920174, గున్గల్ క్లస్టర్ రాధమ్మ 6305920176, మేడిపల్లి క్లస్టర్ రమేష్ 6305920175, మాల్ క్లస్టర్ వసంత 6305920177 నెంబర్లలో ఏఈఓ లను సంప్రదించాలన్నారు. నిర్దేశిత వ్యవధిలో సెప్టెంబర్ 31 లోగా పంటలను నమోదు చేసుకోవాలని కోరారు.

# మతసామరస్యాన్ని చాటిన అబ్దుల్ అజీజ్ (లియాకత్)

## వినాయకుని మండపం వద్ద అన్నదానం చేసి ఆదర్శంగా నిలిచిన అజీజ్

**చేవెళ్ల ఆగస్టు 31(ప్రజా జ్యోతి):** హిందూ ముస్లింలంతా సోదర భావంతో మెలగాలని చేవెళ్ల మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ (లియాకత్) పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా 5వ రోజు గణనాధునికి ప్రత్యేకత పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ అబ్దుల్ అజీజ్ (లియాకత్ ) ఆదివారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ ముస్లింలు సోదర భావంతో





కలిసి మెలిసి పండగలను జరుపుకోవాలన్నారు. అన్నదానం చేసి అజీజ్ ఆదర్శంగా నిలిచారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. మానవత దృక్పథంతో మతసామరస్యానికి ప్రతీకగా అన్నదాన కార్యక్రమం నిర్వహించానన్నారు. విశ్వేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా హిందూ ముస్లింల మధ్య సోదర భావాన్ని మరింత బలోపేతం చేస్తూ భక్తులలో ఆనందాన్ని నింపింది. అన్నదానం చేసిన అజీజ్ ను పలువురు అభినందించారు. అనంతరం అజీజ్ కు ఉత్సవ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు దేవర సమతా



వెంకటరెడ్డి, చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, డి ఐ ఉపేందర్, ఎస్ఐలు సంతోష్ రెడ్డి, శిరీష, బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, సిపిఐ నాయకులు రామస్వామి, ప్రభు లింగం, సత్తిరెడ్డి, సత్యనారాయణ, మంజుల, వార్డు సభ్యులు మల్గారి మల్ రెడ్డి, అత్తెలి రవీందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, బాలయ్య, బ్యాగరి శ్రీనివాస్, పొట్ట ప్రశాంత్, రవీందర్, కాలనీ యూత్ నాయకులు బాబురావు, మహేష్, భాను ప్రకాష్, ఫరీద్, కృష్ణ, చిన్న, సందీప్, శ్రీకాంత్, శ్రీనివాస్, శివ, మహేందర్, అర్జున్, సర్జన్, వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి పూజలు మరియు గణపతి హెూమంలో పాల్గొన్న బీజేపీ పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి లక్ష్మి దంపతులు



**మహేశ్వరం, ఆగస్టు 31,(ప్రజా జ్యోతి)** గణపతి నవరాత్రుల 5వ రోజు భాగంగా ఆదివారం నాడు మీర్ పెట్ కార్పొరేషన్ 27 డివిజన్ సిర్ల హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 2 శ్రీమాతా ఉమెన్స్ అసోసియేషన్లి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడి పూజలు మరియు గణపతి హెూమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి లక్ష్మి దంపతులు,తల్ల శ్రీనివాస్ గౌడ్ సుమిత్ర,, బోజా దేవానంద్ పల్లవి,, రామచంద్రయ్య సుశీల, ,పెంటయ్య పద్మ, సాయి నికితా, రాము మమతా, సంగీత,అనిత, శ్యామల,సురేష్, కాలనీవాసులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా శ్రీమాతా ఉమెన్స్ అసోసియేషన్ వారు ఇక్కడ గణనాథుని నెలకొల్పి అందరూ కలిసికట్టుగా ఒకే కుటుంబంల యజ్ఞ హెూమాలు అన్నదానము చేస్తూ ఇంత గొప్పగా ఆ భగవంతుని పూజ చేస్తున్నందుకు అందులో మమ్ములను భాగస్వాములను చేసినందుకు వారి కమిటీకి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు



## శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలి



**సికింద్రాబాద్ ఆగస్టు 31(ప్రజా జ్యోతి)**

గణపతి నవరాత్రుల నిమజ్జన ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ పిలుపు నిచ్చారు.న్యూ బోయినపల్లి లోని వాయునగర్, చిన్నతోకట్ట, సంజీవయ్యనగర్ ,వీకర్ సెక్షన్,బాపూజీనగర్,స్వరాజనగర్, సీతారాంపురం బస్తిల్లో భక్తులు ప్రతిష్టించిన విగ్నేశ్వర మండపాలను ఆయన ముఖ్య అతిధిగా హాజరై విగ్నేశ్వరుడికి పూజలు చేసారు. అదేవిధంగా రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని పలువురు సందర్శించి ఏకాదంతుడికి పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో రాఘవ రెడ్డి,మోహన్ కుమార్, చంద్రమౌళి శ్రీనివాస్ రెడ్డి,రవీందర్,ప్రవీణ్,పండారి,పవన్, పలువురు మహిళలు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలి

### టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 31 (ప్రజా జ్యోతి) :**

విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుడి చల్లని చూపు కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోగల కెపిహెచ్బి కాలనీ, మూసాపేట, అల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు పలుచోట్ల భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రమేష్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.